ఘనంగా మహా అన్నదానం

విశాలాంధ్ర - ఆమదాలవలస : పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దాతలు అందించిన సహకారంతో మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించారు. శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని పైడి అయ్యప్ప ఆధ్వర్యంలో సుమారు 3వేల మందికి అన్న సంతర్పణ చేశారు. నరసింహ స్వామి కళ్యాణం సందర్భంగా అన్న సంద ర్భంగా పట్టణం లోని పలువురు భక్తులు ప్రసాదాన్ని స్వీక రించారు. దాతలు నిర్వ హణకు మంచి నీరు ఇతర సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో పలు సేవ సంఘాల ప్రతినిధులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

జాతీయ స్థాయి వుషూ క్రీడల్లో సత్తా చాటండి

జిల్లా ఒలింపిక్ ముఖ్య సలహాదారు సుందర రావు మాస్టారు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఈ నెల 26 నుండి 31వ తారీఖు వరుకు జమ్మూకాశ్మీర్ లో జరగనున్న జాతీయ స్థాయి సబ్ జూనియర్ వుషూ చాంపియన్ షిప్ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా ఖ్యాతిని వెలుగెత్తి చాటండని జాతీయ స్థాయి క్రీడాలకు పయనమవుతున్న క్రీడా కారులకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు సుందరరావు మాస్టారు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల) ప్రాంగణంలో శనివారం ఉదయం జాతీయ స్థాయి క్రీడాలకు పయనమవుతున్న క్రీడా కారులకు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లాగా ఉన్నప్పటికి క్రీడాల్లో మాత్రం సత్తా చాటుతుందని అన్నారు. జిల్లా వుషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి వుషూ పోటీలకు శ్రీకాకుళం జిల్లా వుషూ అసోసియేషన్ తరపున 18 మంది క్రీడా కారులు ఎంపిక అవ్వడం గర్వించదగ్గ విషయమని వుషూ క్రీడాల్లో శ్రీకాకుళం జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాలు సాధించడంలో ముందంజలో ఉందని అన్నారు. జిల్లా క్రిడా ప్రదికార సంస్థ అధికారి కె శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఖేలో ఇండియా జాతీయ స్థాయి ఉమెన్స్ వుషూ పోటిల్లో శ్రీకాకుళం జిల్లాకు పథకాలు తెచ్చిన ఘనత ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళం జిల్లా వుషూ క్రీడాకారులను తయారు చేసేందుకు సరైన శిక్షకులు రెడ్డి శివకుమార్ ఉన్నారని అన్నారు. జిల్లా ఓలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శి ధర్మాన కృష్ణదాస్, మెంటాడ సాంబమూర్తి అభినందనలు తెలిపారు. మెంటాడ సాంబమూర్తి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 18 మంది క్రీడాకారులు ఎంపిక అవ్వడం పట్ల ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ నిరంతరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో శిక్షణ ఇస్తున్న శిక్షకులకు, బాలబాలికల్లో విద్యతో పాటు క్రీడలు కూడా ప్రోత్సహిస్తున్న వుషూ సంఘానికి అభినందనలు తెలుపుతూ కొనియాడారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎస్ జోగినాయుడు మాట్లాడుతూ వుషూ క్రీడ రాష్ట్ర, జాతీయ స్థాయిలో శ్రీకాకుళం ముందంజలో ఉండడానికి నిరంతరం శిక్షణ ఇస్తున్న కొమర భాస్కర రావు, రెడ్డి శివకుమార్ లకు అభినందనలు తెలుపుతూ వారికి ప్రభుత్వం తరఫు నుండి క్రీడా స్థలాన్ని కేటాయిస్తే, వీరు మరింత విజయాలకు ప్రయత్నం చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి వుషూ పోటిల్లో 18 మంది క్రీడాకారులు గోల్డ్ మెడల్ సాధించారాని జాతీయ స్థాయిలో కూడా సత్త చాటెందుకు తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని, తప్పకుండ వీరందరు విజయంతో తిరిగి వస్తారని ఆశభావం తెలియజేసారు. జాతీయ స్థాయి వుషూ పోటిల్లో ఎంపికైన క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ వుషూ అసోసియేషన్ నుండి టీం కోచ్ గా కొమర మోహన కృష్ణ, టీం మేనేజర్ గా రెడ్డి సాయిరాం లు వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వుషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింగ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు కురిటీ తారక రామ, ప్రవీణ్ మహంతి, ధనుంజయ రావు, శకుముల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

- జాతీయ స్థాయి వుషూ సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్‌కి ఎంపికైన క్రీడాకారులు వీరే...

వి పల్లవి, పి యాషిత, బి దేవి ప్రియ, వి చతుర్య, ఎం జోషిక, కె సాక్షిత్, కె మోక్షిత్, ఆర్ నరేంద్ర నాయుడు, ఆర్ తన్మయ్, ఎ.ప్రశాంత్, జి.హిమ చందర్, డి.లీలా మాధవ్, డి తణుజ్, డి.త్రివేణి, వి జాన్సీ లు ఉన్నారు.

ఎలుగుబంటి దాడిలో ఇద్దరు జీడి రైతులు మృతి

మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతంలో శనివారం ఉదయం ఎలుగుబంటి దాడి ఘటనలో ఇద్దరు జీడి రైతులు మృతి చెందడంతో పాటు ఒక మహిళకు తీవ్ర గాయాలపాలైన విషాద సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాలు మేరకు వజ్రపుకొత్తూరు మండలం చీపురుపల్లి పంచాయతీ అనకాపల్లి గ్రామానికి చెందిన జీడి రైతులు దిన చర్యల్లో భాగంగా జీడి తోటలో పనులు చేస్తున్న తరుణంలో అటు వైపు వచ్చిన ఎలుగు ఆకస్మికంగా వారి దాడి చేసింది. ఈ దాడి సంఘటనలో అదే గ్రామానికి చెందిన జీడి రైతులు చీడిపల్లి లోకనాథం (47), అప్పికొండ కూర్మారావు (40) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. కాగా మరో మహిళ రైతు మృతుడు చీడిపల్లి లోకనాథం భార్య చీడిపల్లి సావిత్రి తలపై తీవ్రంగా గాయపరిచింది. దీంతో క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉంది. బాధి తురాలను చికిత్స కోసం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతులను పోస్టుమార్టం నిమిత్తం అదే ఆసుపత్రిలో భద్రపర్చారు.

అయితే మృతుడు కూర్మారావు పంచాయతీ వార్డుమెంబరుగా ప్రజలకు సేవలు అందిస్తున్నాడు. మృతుడు కూర్మారావుకు కుమార్తె, కుమారుడు, లోకనాథంకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా ఉద్దాన ప్రాంతంలో ఇప్పటికే అనేక ఎలుగు దాడులతో పదుల సంఖ్యలో రైతులు మృత్యువాత పడ్డారు. జీడి రైతులపై దాడి చేసి వారి మృతికి కారణమైన ఎలుగును స్థానికులు హత మర్చారు. ఎలుగు సంచారాన్ని నియంత్రించాలని సంబంధిత అధికారులను, ప్రభుత్వాన్ని ఉద్దాన ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఎలుగు దాడిలో మరణించిన వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి : వజ్రపుకొత్తూరు మండలం చీపురుపల్లి గ్రామంలో ఎలుగుబంటి దాడిలో మృతి చెందిన చీడిపల్లి లోకనాథం, అప్పికొండ కూర్మారావుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారులను డిమాండ్ చేశారు. అలాగే తీవ్ర గాయాలైన సావిత్రను మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

విద్యార్థి దశ నుంచే పరిశోధనలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - ఎచ్చర్ల : విద్యార్థి దశ నుంచే సమాజానికి పరిసర ప్రాంతాలకు ఉపయోగపడేలా పరిశోధనలు చేపట్టాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణల కోసం పారిశ్రామిక విద్యారంగం సమ్మేళనం అనే థర్మో ఫిషర్ సంస్థతో కలిసి ఈ అంశంపై శనివారం వర్క్ షాపులు నిర్వహించారు సంస్థ సౌత్ ఏషియా జనరల్ మేనేజర్ జయ భారత రెడ్డి ముంబై మాట్లాడుతూ పరిశ్రమలకు ఉపయోగపడే వినూత్న ఆలోచనలు పరిశోధనలు విద్యాసంస్థల స్థాయిలోనే జరగాలన్నారు ప్రయోగశాలకు అవసరమైన పరికరాలు తయారీలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు పలు బయో ఇంక్యుబేషన్ కేంద్రాలతో ఎం ఓ యు కుదుర్చుకొని వైద్య జీవశాస్త్ర రంగాల్లో భాగస్వాములు అయ్యారని మరింత లోతుగా పరిశోధనలు చేస్తున్నామన్నారు కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ బయాలజీ రంగంలో తమ సంస్థ ప్రతినిధులు భాగస్వాములు అయ్యారని చెప్పారు కేఆర్ రజిని మాట్లాడుతూ పరిశోధనలు వినూత్న ఆలోచనల దిశగా తెర్మోఫిషర్ సైంటిఫిక్ సంస్థ యువతకు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు అనంతరం జరిగిన వర్క్ షాప్ లో తెర్మోఫిషర్ సైంటిఫిక్ సంస్థ బిజినెస్ డెవలప్మెంట్ లీడ్ కళ్యాణ్ చక్రవర్తి బెంగుళూరు అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ డాక్టర్ చాణుక్య నుగుర్ హైదరాబాద్ తదితరులు మాట్లాడారు కాగా వర్సిటీ ఇంక్యుబేషన్ ఆర్ అండ్ డిన్ డాక్టర్ ఎన్ లోకేశ్వరి రూపొందించిన అనే నూతన స్టార్ట్ తప్పును విసి ప్రొఫెసర్ రజిని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి అడ్డయ్య రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి సుజాత తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో తేదేపా నాయుకులు ప్రచారం

విశాలాంధ్ర - సంత బొమ్మాళి : తెదేపా నాయుకులు ఆధ్వర్యంలో సంతబొమ్మాలి పంచాయతీ లో శనివారము ప్రచారం నిర్వ హించారు. ముందుగా ఎస్ సి, మత్యకార కాలనీలో ఇంటింటా తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వేస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపి కింజారాపు రామ్మోహ న్నాయుడు లను అత్యధిక మెజారిటీతో గెలిపి ంచమని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు జీరు భీమారావు, ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న, తెలుగుదేశం పార్టీ నాయుకులు సూరాడ దన రాజు, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, చల్ల జగ్గారావు, శవ్వాన ప్రసాదరావు, చింతాడ భీమారావు, మెండ త్రినాథ రావు, పిట్ట రాజులు, యంపల్ల జోగారావు, ఐటిడిపి నాయుకులు కూచెట్టి భాను ప్రకాష్, బెండి అరుణ్ కుమార్, పార్టీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రా అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర - కవిటి : రాష్ట్రా అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని ఇద్దివాని పాలెం గ్రామంలో సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారాన్ని చేపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్య పడుతుందని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేసి పథకాలు పై వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా చేయడానికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా అశోకు,ఎంపీగా రామ్మోహన్ నాయుడును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తర్లిలో వైసీపీలోకి 50 టీడీపీ కుటుంబాలు చేరిక

కండువా వేసి ఆహ్వానించిన జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - సారవకోట/జలుమూరు : మండలం తర్లి గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి చెందిన 50 కుటుంబాలు శుక్రవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి... పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారవ కోట మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల డిమాండ్లు

రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వీలుగా, వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రెవెన్యూ మంత్రి ధర్మాల ప్రసాదరావు హామీ ఇచ్చారు. శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గం ఇటీవల, ఈరోజును జర్నలిస్టుల కోర్కెల దినంగా పాటించాలని తీర్మానించింది. దీని ప్రకారం దేశవ్యాప్తంగా ఐజేయు, దాని అనుబంధ సంఘాలు ప్రజా ప్రతినిధులకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. దీనిలో భాగంగా రెవెన్యూ మంత్రి ధర్మానికి ఏపీయూడబ్ల్యూజే శ్రీకాకుళం జిల్లా శాఖ వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ ఈశ్వరరావు, సామ్నా జిల్లా అధ్యక్షుడు ఎస్ నవ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్స్ కుమారన్న, జయక్కల స్మారక కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : విప్లవ పోరాట యోధులు కామ్రేడ్స్ పోతనపల్లి కుమారన్న జయక్కల స్మారక కమిటీ నూతనంగా ఏర్పాటైందని కమిటీ అధ్య క్షుడు గొరకల బాలకృష్ణ తెలిపారు. శనివారం మండలంలో మర్రిపాడు అమర వీరుల స్మారక భవనం వద్ద సమావేశమై స్మారక కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గొరకల బాలకృష్ణ (చిన్ననీలావతి), కార్యదర్శిగా పోతనపల్లి మల్లేశ్వరరావు (బొడ్డపాడు), ఉపాధ్యక్షులుగా కుత్తుం హేమక్క (పెద్ద మాకన్నపల్లి), సహాయ కార్యదర్శిగా రాపాక మాధవరావు (మర్రిపాడు), కోశాధికారిగా పి.కుసుమల (బొడ్డపాడు), కార్యవర్గ స్యులు బర్ల గోపి (సూది కొండ), జడ్డే అప్పయ్య (మామిడిపల్లి), గర్తం కామేశ్వరరావు (బొడ్డపాడు)లు ఎన్నికయ్యారు. అమరవీరుల కుమారన్న జయక్కల స్మారక భవన నిర్మాణం తదితర కార్యక్రమాలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని బాలకృష్ణ తెలిపారు.

అచ్చెన్నకు ఏంజీఆర్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర - కొత్తూరు : తన సేవలకు పార్టీ ని నమ్ముకున్న తన కు పాత పట్నం టీడీపీ టిక్కెట్ ఇవ్వడం పట్ల అభ్యర్థి మామిడి గోవిందా రావు పార్టీ పెద్దలుకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ కరెన్సీ నగర్‌లో ఉంటున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్న నాయుడుని కలిసి పుష్ప గుచ్చాన్ని ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎంపీ, టీడీపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడును కూడా ఎంజీఆర్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మీదేవికి టిక్కెట్ కేటాయించాలి

విశాలాంధ్ర - అరసవల్లి : తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ టిక్కెట్‌ను మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండ లక్ష్మీదేవికి కేటాయించాలని, అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని తెలుగుదేశం నేతలు ముక్తకంఠంతో నినదించారు. నగరంలోని అరసవల్లిలోని గుండ దంపతుల నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణతో గానీ, పార్టీ నియోజవర్గ, మండల స్థాయి నేతలతో కూడా సంప్రదించకుండా అసెంబ్లీ టిక్కెట్‌ను ఏపక్షంగా ప్రకటించడం ఆక్షేపణీయమన్నారు. శుక్రవారం పార్టీ అధిష్టానం శ్రీకాకుళం అసెంబ్లీ టిక్కెట్ ప్రకటించిన నాటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఇన్నాళ్లుగా క్రమశిక్షణకు కట్టుబడి పార్టీ కార్యక్రమాలను నిర్వహించిన గుండ లక్ష్మీదేవికి టిక్కెట్ ఇవ్వకపోవడంపై కార్యకర్తలు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. కార్యకర్తల నిర్ణయమే గుండ లక్ష్మీదేవి నిర్ణయమని, అధిష్టానం నిర్ణయం మార్చుకోకుంటే లక్ష్మీదేవిని ఇండిపెండింట్‌గా బరిలో నిలిపి గెలిపించుకుంటామని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజలు గుండ లక్ష్మీదేవి నివాసానికి క్యూ కడుతున్నారని, ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని లక్ష్మీదేవిపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. గుండ లక్ష్మీదేవి ఏనాడూ పార్టీ గీత దాటలేదని, గుండ దంపతులు ఏనాడూ వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడలేదని వివరించారు. కార్యకర్తలు, నాయకులు ఓపికగా, సహనంగా వ్యవహరించాలని అప్పుడే అధిష్టానానికి మన వాణిని గట్టిగా విన్పించే వీలు కలుగుతుందన్నారు. శుక్రవారం టీడీపీ అధిష్టానం వెలువరించిన అసెంబ్లీ స్థానాల ప్రకటన రాష్ట్రంలో టీడీపీలో మంటలు రేపిందన్నారు. కొందరు ఏజెంట్లు ఇచ్చిన తప్పుడు నిర్ణయాలు వల్లే నియోజకవర్గంలో టీడీపీకి ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. అధిష్టానం నిర్ణయం మార్చుకోకుంటే పార్టీకి తీవ్ర నష్టం ఏర్పడుతుందని హెచ్చరించారు. నియోజకవర్గంలో 90 శాతం తెలుగుదేశం పార్టీ క్యాడర్ గుండ లక్ష్మీదేవి వెంటే ఉన్నారన్నారు. ఎంపీ గెలవాలన్నా, నియోజకవర్గంలో టీడీపీ బలపడాలన్నా గుండ లక్ష్మదేవికే సీటు ఇవ్వాలని ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు ముద్దాడ కష్ణమూర్తి నాయుడు, మాదారపు వెంకటరావు, కొర్ను నాగార్జున ప్రతాప్, జామి భీమశంకర్, సింతు సుధాకర్, జల్లు రాజీవ్, తోనంగి వెంకన్నయాదవ్, బుక్కా యుగంధర్, ఉంగటి వెంకటరమణ, పట్నాల పార్వతీశం, కరగాన భాస్కర్, కవ్వాడి సుశీల, సీపాన రమ, కొమర కమల, మైలపల్లి నర్సింగరావు, ఎస్వి రమణమాదిగ, సురకాశి వెంకటరావు, కైబాడి రాజు, బరాటం గుప్త, ఇప్పిలి ప్రసాద్, ప్రదాన విజయరాం, గంగు నాగేశ్వరరావు, బుర్రా ప్రసాద్, అసిరమ్మ, పొట్నూరు కష్ణమూర్తి, అంబటి చక్రధర్, లోపింటి రాధాకష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుడు భగత్ సింగ్

ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భారతదేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసిన వీరులలో భగత్ సింగ్, సుఖ దేవ్, రాజ్ గురు విరోచిత త్యాగాలు అసమాన వైనవని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు లు అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28వ తేదీన బంగా గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 1919 ఏప్రిల్ 13వ తేదీన జలియన్వాలాబాగ్ దారుణ సంఘటన నాటికి 12 సంవత్సరాల ఉన్న భగత్ సింగ్ పై చెరగని ముద్ర వేసింది. అప్పటి నుంచే బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడాలని నిర్ణయించుకున్నారన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర లక్ష్యం కావాలని పోరాడుతున్న నేపథ్యంలో చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలో హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ ఏర్పడిందని వారు గుర్తు చేశారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా యువతను ఐక్యం చేసి విద్య నభ్యసిస్తున్న సర్దార్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు పోరాడారన్నారు. నేను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు అర్పిస్తానని చిరునవ్వుతో ఉరి కంభమెక్కిన దేశభక్తుడు భగత్ సింగ్ అన్నారు. 23 సంవత్సరాల వయసు కలిగిన భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు విడుదల చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభమై, లాహెూర్ జైలు గోడలు బద్దలు కొట్టి విడిపించాలని లక్షలాది మంది ప్రజలు అక్కడకు చేరుకో వడంతో నిబంధనలకు విరుద్ధంగా ఒక్కరోజు ముందే వారిని ఉరి తీయడం జరిగిందని వారు గుర్తు చేశారు. భగత్ సింగ్ ఆశయాలను సాధించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. ఇలాంటి మహానుభావుల పోరాట స్ఫూర్తి తో ప్రజా సమస్యల పరిష్కారానికి యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కిషోర్, సాయి సందీప్, మణికంఠ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువతకు మార్గదర్శకుడు...సర్దార్ భగత్‌సింగ్

విశాలాంధ్ర - నరసన్నపేట : భారతదేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిన వీరుల్లో సర్దార్ భగత్‌సింగ్ ఒకరని ఏఐవైఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ కార్యదర్శి, నెయ్యిల సాంబశివరాజు అన్నారు. శనివారం భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా నరసన్నపేటలోని ఒక ప్రైవైట్ ఐటిఐ ఆవరణలో భగత్‌సింగ్ చిత్రపటానికి సాంబశివరాజు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ బగత్‌సింగ్ 1907వ సంవత్సరం సెప్టెంబర్, 28వ తేదీన బంగా గ్రామంలో కిషన్‌సింగ్, విద్యావతి దంపతులకు జన్మించారని, 1919వ సంవత్సరం ఏప్రెల్, 13వ తేదీన జలియన్ బాలాబాగ్ దారుణ సంఘటన నాటికి 12సంవత్సరాలున్న భగత్‌సింగ్‌పై ఆ దారుణ సంఘటన చెరగని ముద్ర వేసిందన్నారు. అప్పటి నుండే బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడాలని నిర్ణయించుకుని, స్వాతంత్ర్యం లక్ష్యంలో భాగంగా చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలో హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ ఏర్పాటు చేసి, బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా యువతను ఐక్యం చేసి, విద్యను అభ్యసిస్తున్న సర్దార్ భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు పోరాడారని అన్నారు. వలస పాలన నశించాలని ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసి, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు అర్పిస్తానని, చిరునవ్వుతో ఉరి కంబమెక్కిన దేశ భక్తుడు సర్దార్ భగత్‌సింగ్ అని, ఆయన ఆశయాలను, స్ఫూర్తిని, పోరాటాలను గుర్తు చేసుకున్నప్పుడే వారికి నిజమైన నివాళి అని సాంబశివరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు, గిరీష్, సందీప్, అరవింద్, కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు జోహార్లు

విశాలాంధ్ర - లావేరు/రణస్థలం : మండలం అదపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరవీరుల దినోత్సవం నిర్వహించి అమరవీరుల త్యాగాలకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్రం కోసం పోరాడి, చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడి, వీరమరణం పొందిన గొప్ప స్వాతంత్ర్య పోరాటయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులను కొనియాడారు. అటువంటి ఎంతోమంది విప్లవ పోరాటయోధులు పోరాటాలు, త్యాగాలతో మన దేశానికి స్వతంత్రం వచ్చిందని ఈ సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక పర్యావరణ కమిటీ జిల్లా కన్వీనర్ అగతముడి వాసుదేవరావు, విద్యా విభాగం కొకన్వీనర్ బొడ్డేపల్లి జగన్నాథరావు, సీనియర్ నాయకులు పుట్ట ఉదయ్ కుమార్, స్థానిక నాయకులు గుంటుకు మురళి, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నీలం రాజు కృష్ణారావు, ఉపాధ్యాయులు పి.లక్ష్మణరావు, జి.రుద్ర ప్రతాప్, ఎన్వి రమణ, పీ లక్ష్మి, ఎస్.రాజేశ్వరి ఈ ఉమారాణి, గొర్లే నరేంద్ర, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

విరివిగా ఓటు హక్కు వినియోగించుకోండి : తహశీలార్ లచ్చపాత్రో

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విరివిగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని వాహన దారులకు. వ్యాపారులకు తహసీల్దార్ లచ్చపాత్రో సూచించారు. శనివారం మండల కేంద్రంలో కోటబొమ్మాళి నుంచి కొత్తపేట వరకు ర్యాలీ నిర్వహించి ఓటర్లుకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి కొత్తపేట జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి స్వీప్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును ఉపయోగించి ప్రజాస్వామ్యంలో మంచి నాయకుడుని ఎన్నుకొను టకు చక్కటి అవకాశం అనిచెప్పారు. ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు వేయాలని, స్థానిక బిఎల్ఓ ద్వారా పోలింగ్ స్టేషన్ నెంబర్, ఓటరు కార్డు నెంబర్ తెలుసు కోవచ్చనన్నారు. ఓటరు ఒకసారైనా పోలింగ్ స్టేషన్ సందర్శించాలని, 85 సంవత్సరాలు పైన ఉన్నవారు, 40శాతం పైగా వికలాంగులకు హెూమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. దూరంగా ఉన్న బంధువులకు, స్నేహితులకు పోలింగ్ తేదీ సమాచారం తెలియజేసి పోలింగ్ శాతం 100 శాతం పెంచాలని ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎచ్చర్ల పద్మజ, డీపీఎం, వెలుగు ఏసీ వైకుంఠరావు, ఉపాధి హామీ క్లస్టర్ జేఈ జి. హరిప్రసాద్, డీటీ రాము, వెలుగు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామ్ చరణ్ పుట్టిన రోజు వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా రామ్ చరణ్ యువశక్తి శ్రీకాకుళం జిల్లా ఆద్వర్యంలో వారోత్స వాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా రామ్ చరణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని నగరంలోని శ్రీ లలిత సహిత శివ కామేశ్వర స్వామి ఆలయంలో గ్లోబల్ స్టార్ అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ అభిమాన నటుడు రామ్ చరణ్ నిండు నూరేళ్ళు జీవించాలని కోరుకుంటూ అభిమానులంతా ఈ పూజలు చేశారు. శివకామేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. శ్రీ లలితాదేవి అమ్మవారికి పూజలు చేశారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామినాయుడు, రామ్ చరణ్ యువశక్తి రాష్ట్ర అధ్యక్షులు శివ చెర్రి ఇచ్చిన పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా రామ్ చరణ్ యువశక్తి అధ్యక్ష కార్యదర్శులు మజ్జి గౌతమ్ లింగాల హరిష్ ల ఆద్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువశక్తి సభ్యులు సిద్ధూ, గోవింద్ చర్రీ, హేమంత్, సాయి మోహన్, బాలాజీ, కళ్యాణ్ లతోపాటు అల్లు అర్జున్ యువత అధ్యక్షులు నవీన్, కెల్ల గిరి, భాను, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘ ప్రతినిధులు గొర్లె కిరణ్, సంతోష్, కిరణ్ రెడ్డి, విజయ్, పెయ్యల చంటి, సాయి దుర్గ తేజ్ అభిమానం సంఘం అధ్యక్షుడు జోగిపాటి వంశీ, వరుణ్ తేజ్ అభిమాన సంఘం అధ్యక్షుడు శీర రాజు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర - కవిటి : మండలంలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్ కోసం రాజపురం నుంచి వేస్తున్న ఆల్టర్నేట్ 33 కెవి లైన్ వైరింగ్ కొరకు లైనుకు దగ్గరలో ఉన్న చెట్లు తొలగించుట కొరకు 11 కె.వి కవిటి టౌన్ క్లియరెన్స్ పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.ప్రసాద్, ఏఈ నేతాజీ ప్రకటనలో తెలిపారు. కవిటి టౌన్, కవిటి కొత్తూరు, గొండ్యాలపుట్టుగ, ప్రగడపుట్టుగ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

మళ్లీ జగనే రావాలి.. అప్పలరాజే గెలవాలి

విశాలాంధ్ర - మందస : 2024 ఎన్నికల్లో వైసీపీ అధిక మెజార్టీతో గెలిచి మళ్లీ జగనే రావాలని, అప్పలరాజే గెలవాలని ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. శనివారం మండలంలో జిల్లాండ, దిమ్మిరియా, ఉమగిరి గ్రామాల్లో ఇంటింటికి వైసీపీ ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గుర్తించి వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ సీర ప్రసాద్, బాడ జగన్నాయకులు, సర్పంచ్ శిష్టు కావ్య బాబ్జి, డొక్కరి పాపారావు, తమిరి శంకర్, గౌడ మోహనరావు, తలగాన వెంకటరావు, డొక్కరి దండాసి, కొర్రాయి దుర్యోదన, పైల ప్రకాష్, కొప్పాయి ధర్మారావు, సీర మాధవరావు, సీర ఆనంద్, కర్రి దేవదాసులు పాల్గొన్నారు.

తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ సహకరించాలి

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి మండలం లింగాలవలస పంచాయితీ లలో బలరాంపురం, మెట్టపేట, ఏనేటి పేట గ్రామలలో టిడిపి సూపర్ 6 కార్యక్రమాన్ని టెక్కలి టీడీపీ మండల నాయకులు శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండల తెదేపా నేతలు మండలంలో గల లింగాలవలస పంచాయతీ బలరాంపురం, మెట్టపేట, ఏనేటిపేట గ్రామలలో ప్రతీ కుటుంబాన్ని కలిసి తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ సహకరించాలని, మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, హనుమంతు రామకృష్ణ,మామిడి రాము,పోలాకి షణ్ముఖ రావు, ఇప్పిలి జగదీశ్వర రావు, మెండ దమయంతి, రెయ్యి ప్రీతీష్ చంద్ర, దల్లి ప్రసాద్ రెడ్డి, అన్నెపు వాసు, బగాది సునీల్, సంపతీరావు భాస్కర్ రావు, మెట్ట చంద్ర రావు, గురుబెల్లి బాలకృష్ణ, కెల్లి శ్రీరాములు, సలాన వినోద్ కుమార్, చల్ల అప్పన్న, యాళ్ల మల్లేష్, అల్లు మాధవ్, బగాది పట్టాభి సీతారామయ్య, బొడ్డేపల్లి రామారావు, ధవల రామారావు, మెట్ట లచ్చన్న, బగాది సుదీర్, తవిటిరాజు, బెల్లాన నారాయణ, బమ్మిడి లోకానందం, జొన్న సంజీవ్ రావు, జొన్న కామేశ్వర రావు, గొల్లపల్లి చంద్రరావు, సంపతీ రావు పృధ్వి రాజు, లింగాలవలస పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవింగ్ స్కూల్ బ్యాచ్ ప్రారంభం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 15వ బ్యాచ్ ను శ్రీకాకుళం-1 డిపో మేనేజర్ పి.బి.ఎం.కె రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు ఇప్పటివరకు 14 బ్యాచులు దిగ్విజయంగా పూర్తి చేశామని, శిక్షణ పూర్తి చేసుకున్నటువంటి ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా సర్టిఫికెట్ తో పాటు హెవీ లైసెన్స్ ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ ద్వారా ఇప్పించడం జరుగుతుందన్నారు. అలాగే ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ నందు శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికి కూడా మెలుకులతో కూడినటువంటి డ్రైవింగ్ తో పాటు మెకానికల్ వర్క్, యోగా, ప్రధమ చికిత్స, ట్రాఫిక్ సంబంధించినటువంటి ప్రతి ఒక్క విషయాన్ని కూడా క్షుణ్ణంగా చెప్పడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఉత్తమమైన డ్రైవర్లుగా తీర్చిదిద్దుటకు ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం-2డిపో మేనేజర్ కే.ఆర్. ఎస్. శర్మ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు. తదుపరి బ్యాచ్‌లో చేరదలుచుకునేవారు నేరుగా శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ డ్రైవింగ్ స్కూల్ సంప్రదించిన లేదా, 9963091999, 7382923293 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నవ సమాజ నిర్మాణానికి ఓటు నాంది

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఓటు హక్కు వినియోగం ద్వారా నవ సమాజ నిర్మాణం జరుగుతుందని ఆమదాల వలస ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం నవీన్ అన్నా రు. ఓటు హక్కు వినియోగంపై అవ గాహన కల్పించేందుకు శనివారం బైక్ ర్యాలీ నిర్వ హించారు. కృష్ణాపురం కోడల నుంచి వన్ వే జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని దాన్ని సక్రమంగా వినియోగించు కోవాలని మంచి నాయకున్ని ఎన్నుకునేందు కు మన ఓటు నాంది పలుకు తుందని తెలి పారు. 259 పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎల్ ఓ లు ఉంటారని ప్రతి ఒక్కరూ మీ ఓటు సరి చూసుకోవాలని వివరించారు. శత శాతం ఓటింగ్ జరిగేలా అంత సహకరించాలని కోరారు. గ్రామ, పట్టణాల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కునేలా చూడా లన్నారు. హెూమ్ టు ఓటు ద్వారా 85 ఏళ్లు దాటిన వారితోపాటు ఇంటి నుంచి బయటకు రాలేని దివ్యాంగులు వంటి వారికి కూడా ఓటు హక్కు కల్పించడం అని అటువంటి వారు ఏప్రిల్ 22వ తేదీలోగా దరఖాస్తు చేసు కోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణపై ఎటువంటి ఫిర్యాదులు సూచనలు సలహాలు ఉంటే సువిధ యాప్ ద్వారా తెలియజేయాల న్నారు. నాలుగు మండలాల అసిస్టెంట్ రిట ర్నింగ్ అధికారులు రెవెన్యూ సిబ్బంది ఇతర యంత్రాంగం తో పాటు సిఐ, ఎస్ఐ లు కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో తప్పుడు వార్తలు, ప్రచారాలపై ప్రత్యేక నిఘా

జిల్లా ఎసీ జి.ఆర్. రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆన్లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్స్ ద్వారా తప్పుడు వార్తలు ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జి. ఆర్ రాధిక హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఎస్పీ ఓ పత్రిక ప్రకటన జారీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికగా తప్పుదారి పట్టించే సమాచారాన్ని గాని మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేయడం, ఫార్వర్డ్ చేయడం గాని చేయ కూడదని సూచించారు. పై విధమైన చర్యలకు పాల్పడితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఎన్నికల నిబంధనలను, నియమావళిని ఉల్లంఘించినట్లు అయితే హెల్ప్ లైన్ నెంబర్ 1950కి, ల్యాండ్ లైన్ నెంబర్ 08942-240606కి గాని, (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైం. జీవోవీ.ఇన్) లో ఫిర్యాదు చేయవలెనని, రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక విజ్ఞప్తి చేశారు.

ఇంటర్ ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఏపీ మోడల్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్ మొదటి ఏడాది ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి మే 22 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది నుంచి ఇంటర్మీడెట్‌తో పాటు ఈఏపీ సెట్, నీట్ తరగతులు బోధించనున్నట్లు తెలిపారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా న్యాయమూర్తి జువైద్ అహ్మద్ మౌలానా

విశాలాంధ్ర - పలాస : ప్రజలకు మెరుగైన వైద్యం నేడు పట్టణ. గ్రామీణ ప్రాంతాలలోనికి అందుబాటులోనికి వచ్చిందని ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలను కిడ్నీ రోగులతో పాటు ఇతర రోగులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంత సమాజం నిర్మించుకోవాలని జిల్లా న్యాయమూర్తి జువైద్ అహ్మద్ మౌలానా అన్నారు. శనివారం పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో హైకోర్టు అదేశాలు మేరకు మెగా ఉచిత వైద్యశిభిరం మరియు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలో ఎక్కువ శాతం మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు ఇప్పటికే అందరూ గుర్తించడం జరిగిందన్నారు. ఆధునిక ఆసుపత్రులలో ప్రజలకు వైద్యం అందు బాటులోనికి వచ్చిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా వైద్యశిభిరం ద్వారా ఇంత మంది వైద్యులు మీ ముందుకు వచ్చి వైద్యం అందించడం గొప్ప విషయమన్నారు. డిఎంఅండ్ హెచ్ దువ్వాడ మీనాక్షి మాట్లాడుతూ దయాలసిస్ కేంద్రాల వరకు వెళ్లిన తరువాత కిడ్ని రోగులకు వారి యొక్క లక్షణాలు బట్టి గుర్తించ గలుతు తున్నామని. ఉద్దానం ప్రాంతంలో ఎటువంటి లక్షణాలు బయటకు కనిపించకుండానే చాలా మంది కిడ్నీ రోగాల బారిన పడుతున్నారన్నారు. అయితే గత ఆరు నెలల నుంచి ప్రతీ ఇంటిలోని ప్రజలకు పరీక్షలు నిర్వహించి రోగాలు గుర్తించేందుకు సర్వేలు చేపట్టడం జరుగుతుందని, కిడ్నిరోగులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, నేడు కిడ్ని రోగులకు వైద్యసేవలు అందించేందుకు ఆధునియ యంత్ర పరికరాలతో వైద్యసేవలు మీ ముందుకే వచ్చాయని వాటిని అందిపుచ్చుకొని నయం చేసుకోవాలన్నారు. మెగా వైద్యశిభిరంలో 276 మంది రోగులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్సెల్ ఆథారటీ కార్యదర్శి విన్యాసినాయుడు, పలాస ఇంచార్జి మెజిస్ట్రేట్ బిఎంఆర్ ప్రసన్నలత, వైద్యులు సునీల్ కుమార్, మౌనిక, చిన్ని, దేవి, తేజ మ శ్వరరావు, సూపరెండెంట్ పాణిగ్రహి, బొడ్డపాడు సర్పంచ్, ఎంపిటిసి తామాడ మధస్, మద్దిల పాపారావు, పలాస బార్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.విశ్వేశ్వర రావు, పిండి వెంకటరావు, న్యాయవాదులు వాకాడ రవికుమార్, జిఎంఎస్ అనీల్జ్. బి కకెఆర్పి ఎట్నాయక్. పైల రాజారత్నం నాయుడు, తాండ్ర మురళీమోహన్, గ్రీస్ఆర్మీ అధ్యక్ష, కార్యదర్శులు బోనెల గోపాల్. బందాపు తిరుమల పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు

విశాలాంధ్ర - నరసన్నపేట : పర్యావరణాన్ని పరిరక్షించు కుంటేనే మానవ మనుగడ సాధ్యమని ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్, ఎం.ప్రసాదరావు అన్నారు. శనివారం మండలంలో సత్యవరం గ్రామంలో ఆరవ రోజు ఎల్వీఆర్ కళాశాల వాలంటీర్లుచే మొక్కలు నాటిం చారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పొలాలను వెంచర్లుగా మార్చటమే కాక చెరువులన్నీ కప్పేసి, నివాస గృహాలుగా మార్చ టంతో ప్రకృతిలో మార్పులు చోటుచేసుకొని, సకాలంలో వర్షాలు పడకుండా తీవ్రమైన ఎండలుతో మనిషి సతమతమవుతున్నాడని, దీనికి తోడు ప్రాణాలను హరించే ప్లాస్టిక్‌తో మనిషి సహవాసం చేస్తున్నాడని, ప్లాస్టిక్ నిషే ధిస్తేనే క్యానర్స్‌ను నివారించగలుగుతామని, గ్రామమంతా ప్లాస్టిక్ వస్తువులకు వ్యతిరేకంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల, ఎల్లమ్మ, ఏ.డి, జి.వి.జగన్నాథం, ఎన్ఎస్ఎస్ పివో, పాగోటి మోహనరావు, పాల్గొన్నారు.

పాలకులు చేసిన అప్పులు వారి కాలంలోనే తీర్చాలి



విశాలాంధ్ర - పలాస : కేంద్ర, రాష్ట్రాలకు చెందిన పాలకులు రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలన సజాయువుగా చేసేందుకు వారి కాలంలో చేసిన అప్పులు వారి పదవీకాలంలోనే తీర్చాలని రామానంద స్వామి అన్నారు.శనివారం బంకేశ్వరి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పులు అన్నవి సర్వసాదారణమని. మన ఇంటిని గడపడానికి కూడా మనం అప్పులు చేసిన సంఘటనలు ఉన్నాయని. అదే విదంగా పాలకులు వారి పాలనలో సజావుగా జరిపేందుకు అప్పులు చేస్తున్నారని అయితే వారు చేసిన అప్పులు వారి పాలనలోనే తీర్చకపోవడం వల్ల అవి ప్రజలపై భారం పడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవ రైనా ఒక్కటేనని ప్రభుత్వం నడిపేందుకు ఎంత అప్పు కావాలో అంత మాత్రమే తెచ్చుకొని. వారి పదవీకాలం పూర్తి అయ్యేలోగా ఆ అప్పును తీర్చేవిదంగా నిభందన తీసుకురావాలని కోరారు. అలా కాకుండా విపరీతమైన అప్పులు చేసి రాష్ట్రాలను అప్పుల ఊబిలో నెట్టివే యడం సరికాదని, ఇకపై ఏ పాలకుడు అయినా ఆయన హయంలో చేసిన అప్పులు తీర్చకుండా మళ్లి ఎన్నికలకు సిద్ధమైతే తాము కొ రులకు ఆశ్రయించాల్సి వస్తుందని, దీనిని పాలకులు అందరూ గుర్తించాలని ఆయన కోరారు.

కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : అంగన్వాడీ కేంద్లాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఐసీడీఎస్ పీడీ బి. శాంతిభవాని అన్నారు. పాత పట్నం ప్రోజెక్ట్ పరిధిలో గల మండలంలో గల నాయుడు పోలూరు, నందవ, తూముకొండ రామచంద్రపురం లలో గల అంగన్వాడీ కేంద్రాలను ఆకాస్మీక తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడీ కేంద్రాల పనితీరు పై ఆరా తీశారు. ప్రీస్కూల్ కార్యక్రమంను సిలబస్ ఆధారంగా నిర్వహించాలన్నారు. అనంతరం పలు అంగన్వాడీ కేంద్రాల్లో కనీసం మౌలిక వసతుల లేవని అందులో విద్యుత్ సరఫరా లేకపో వడంతో పిల్లలు ఇక్కట్లు పడుతున్నారని, కాబట్టి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం నాయుడుపోలూరులో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని పరిశీలన చేశారు. ఆమెతో పాటు ఐసీడీఎస్ పీఓ విమలారాణి, సూపర్ వైజర్లు ప్రియంవద, అమరావతి తదితరులున్నారు.

సారా నిర్మూలనపై ఏన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ విభాగం అద్వర్యంలో గురండి, పాత పాడు గ్రామాల్లో ఎన్.ఎస్.ఎస్ శిభిరం ఆరవ రోజున సారా నిర్మూ లన ర్యాలీని వాలెంట్టర్లు నిర్వహించారు సారా వల్ల అనార్ధ లతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పివో హరిప్రసాద రావు, డిల్లేస్వరరావులు కళాశాల ప్రిన్సిపాల్ గేదల కృష్ణా రావులు పాల్గొన్నారు.

ఆడవరంలో మంచినీటి కోసం' బెల్'

విశాలాంధ్ర - గార : ఆడవరం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బోగెల ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రత్యేకం గా మంచినీరు త్రాగేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాలలో ప్రత్యేకంగా వాటర్ బెల్ కొట్టి మంచినీరు తీసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు "మన ఇంటి అమృతం తీసుకోసం జీవితం ఆనందం చేసుకో" అంటూ మంచినీరు తీసుకునే విధానాన్ని పిల్లలకు అవగాహన అయ్యేవిధంగా అవగాహన కల్పించారు. మన అమృతం నీరు - దాహం తీర్చుకోండి మీరు... దాహాన్ని తీర్చేది జలం ఒక్కటే - బలం ఉన్నను, లేకున్నను జలమే జీవనాధారం మేకకైనా, మొక్కకైనా, మనిషి కైనా అంటూ,, గంట, గంటకు నీరు ఏ విధంగా తీసుకోవాలో చిన్న కరపత్రం తయారు చేసి విద్యార్థులకు అందజేశారు.

ఆదర్శపాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని రాజపురం ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి ఏడాది ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం ఈశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించడంతో పాటు ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా విద్యా బోధన అందిస్తున్నట్టు పేర్కొన్నారు.

భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - మందస : ఎన్నికల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ అధికారులను సూచించారు. శనివారం మందస మండలంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సిద్ధిగాం చెక్ పోస్ట్ పరిశీలించి,భద్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ పై సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండా లన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.

14 వందల లీటర్ల బెల్లపు ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలో పలుచోట్ల టెక్కలి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నాటుసారా ఊటలు పై దాడులు చేపట్టారు. అందులో భాగంగా శనివారం నాడు మండలం లో గల పెంగువాడ గ్రామ సమీపంలో దాడులు నిర్వహించి సుమారు 1400 లీటర్ల బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు. అలాగే సుమారు 40 లీటర్ల నాటుసారాను సీజ్ చేశారు. అనంతరం డివిజనల్ టాస్క్ ఫోర్స్ సీఐ రామచంద్ర కుమార్ మాట్లాడుతూ నాటుసారా తయారీ, విక్రయాలు నిషిద్ధం చేయబడ్డాయని అటువంటివి కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడినట్లయితే వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతే కాకుండా జరగనున్న ఎన్నికల నేపథ్యంలో నాటుసారా విక్రయాలు జరిగితే తమకు సమాచారం అందివ్వాలని ప్రజలకు కోరారు. ఈ సందర్శనలో ఆయనతో పాటు రాజశేఖర్ నాయుడు, సిబ్బంది తదితరులున్నారు.

ఘర్షణలు లేని ఎన్నికలే లక్ష్యం

విశాలాంధ్ర - పొందూరు : రాజకీయాల పేరుతో ఘర్షణలు, తూపులాతలు, తగాదాలు లేకుండా సామరస్యంగా ఎన్నికలు నిర్వహించుకోవడం లక్ష్యమని ఎస్సై వై.రవి కుమార్ అన్నారు. మండలంలో తోలాపి, బి కంచరం గ్రామాల్లో శనివారం ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. ఆయా గ్రామాల పురవీధుల్లో నిర్వహించే కవాతులు భారీగా పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు ఏఎస్ ఐ రామచంద్రరావు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



విశాలాంధ్ర - నరసన్నపేట : చిన్నారి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మెడికల్ సూపరెండెంట్, డా.సూరపు కృష్ణా రావు అన్నారు. శనివారం స్థానిక మారుతీ నగర్-2వ వీధిలో వున్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో యూకేజి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. యుకేజి విద్యార్థులను ఫస్ట్ క్లాస్‌కి ప్రమోషన్ చేసిన సంధర్భంగా డా.కృష్ణా రావు విద్యార్థులకు సర్టిఫికేట్స్, మెడల్స్, మెమొంటోస్ అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ సభ్యులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఆటోనుంచి జారిపడి మహిళ మృతి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండల కేంద్రం స్టేట్‌బ్యాంకు సమీపంలో పలాసాకు చెందిన బతకల పార్వతి (45) శనివారం ఆటోనుంచి జారిపడి మృతి చెందింది. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం మృతురాలు కోటబొమ్మాళికి చెందిన వంట మాస్టర్ మురళి వద్ద కెటరింగ్ పనులకు రెండురోజులు క్రితం మరో ఇద్దరితో పలాసా నుంచి కోటబొమ్మాళికి వచ్చి తిరిగి శనివారం తన గ్రామం పలాసా వెళ్ళేందుకు సినిమా హాల్ వద్ద ఆటో ఎక్కి కొత్తపేట వెలుతుండగా స్టేట్‌బ్యాంకు సమీపంకు వచ్చేసరికి ఆటో గుంతలో దిగి ఊగటంతో ఆటోలో ఉన్న పార్వతి కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయని, 108 సహాయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా అమె మృతి చెందిందని పోలీస్‌లు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజక వర్గంలో తెలుగు దేశం, జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలిచిన గౌత శిరీష గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని జన సైనికులు స్పష్టం చేశారు. శనివారం శిరీష నూతన గృహములో మాజీమంత్రి గౌతు శివాజీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా దోపిడీ, అరాచకాలు రాజ్యమేలుతున్నాయని వాటికి అడ్డుకట్ట వేసే సమయం ఆసన్నమైందని ప్రజలు తమ ఓట్ల రూపంలో ఈ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు. అసత్య ఆరోపణలు మహిళలను కించపరిచే వ్యాఖ్యలు వైసీపీ పార్టీ విడనాడాలని హుందా గా రాజకీయాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర కార్యనిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ సంతోష్ పండా, పలాస నియోజకవర్గం జనసేన నాయకులు కిల్లి .బాలకృష్ణ, బంగారు.కేధార్ నాథ్ ,మేడి శెట్టి.నరసింహామూర్తి, సవర.సుమన్, లీగల్ సెల్ పైల.చిట్టిబాబు రాపాక. కేశవరావు, మద్దిలి.హరిక్రిష్ణ, వాడరేవు.అశోక్, దువ్వాడ. రామారావు, దువ్వాడ. వంశీ, శిష్టు.శంకర్, తెలుకల. సందీప్,వడ్డి.రిషి, కుప్పాయి.గోపాల్, రౌతు. చిరంజీవి, అట్టివాడు. వాసు, కొమర.ఈశ్వరరావు, తిరుపతి గౌడ అట్టాడ. రాజేష్, టిడిపి వార్డు ఇంచార్జిలు శ్రీనివాస్, మల్లేశ్వరరావు, చక్రధర్, చిన్న, దుర్యోధన రమేష్‌లు పాల్గొన్నారు.

అబ్బాయి, బాబాయ్‌లకు విశ్రాంతి నిద్దాం........

ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు సత్యరాజు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : సుమారు 40 ఏళుగా మనకు శాశిస్తున్న కింజరాపు కుటుంబాన్ని, అబ్బాయి.. బాబాయిలను విశ్రాంతి నిద్దామని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజులు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోగల విశ్వనాధపురం పంచాయతీలో సర్పంచ్ పంకు ప్రభావతి అద్వర్యంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి వెళ్ళి టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటు అభ్యార్థిగా పేరాడ తిలక్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని వీరికి మీరంతా ఓట్లు వేసి అత్యంధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదే టిడిపికి ఓటేసి గెలిపిస్తే మళ్లీ జన్మభూమి కమిటీలకు అధికారం వస్తుందని మీకు ఏ సంక్షేమ పథకం కావాలన్నా మీరు మళ్ళీ వారి ఇంటి చుట్టూ తిరగాల్సి వస్తుందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి నాయకులు మీ ఇంటికి వచ్చి మాయమాటలు చెబితే మీరు నమ్మవద్దని ప్రజలకు వివరించారు. మాట ఇస్తే నిలబెట్టుకున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అయితే, ఇచ్చిన మాట తప్పడంలో ప్రథమ స్థానంలో ఉన్న నాయకుడు చంద్రబాబు అని వారు ప్రజలకు వివరించారు. వస్తున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమ సుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, మెట్ట సింహాచలం, బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, సుంకరి జనార్ధనరావు, కాళ్ళ సంజీవరావు, బొడ్డు చెంచులు, సింగుపురం వినోద్, సంపతిరావు వెంకటరమణ, గొద్దు చిరంజీవి, హనుమంతు గోవింద్, హనుమంతు దాలయ్య, బమ్మిడి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణ సామాజిక బాధ్యత

విశాలాంధ్ర - సోంపేట : సమాజంలో ప్రతి వ్యక్తి యొక్క ఆరోగ్యాన్ని పరిరక్షించడం ఒక సామాజిక బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి జునైడ్ అహ్మద్ మౌలానా అన్నారు. సోంపేట పట్టణంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అలాగే సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. సమాజంలో చోటు చేసుకుంటున్న పలు రకాలైన అనారోగ్య రుగ్మతలను నివారించడంలో ప్రభుత్వాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. దానికి అనుగుణంగా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు మొదలైనవి అటువంటి కార్యక్రమాల నిర్వహణకు మరింత తోడ్పాటునివ్వాలని సూచించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో నెలకొన్న కిడ్నీ వ్యాధిగ్రస్తుల పట్ల యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు రోగులకు తనిఖీలు చేస్తూ సంబంధించిన మందులను సక్రమంగా పంపిణీ చేస్తూ వ్యాధి పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.వెంకటేష్, కంచిలి ఎంపీడీఓ నీరజ, వివిధ ఆసుపత్రుల వైద్యులు, ఈఓపిఆర్‌డి రాంబాబు, సీఐ మల్లేశ్వరరావు, పలువురు న్యాయవాదులు, పంచాయతీ కార్యదర్శి వరప్రసాదరావు పాల్గొన్నారు.

కనుల పండువగా చక్రధరుని గరుడ వాహన సేవ

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి డోలోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేపట్టి వేకువ జాము నుండి విశేష పూజలు చేశారు. శనివారం ఉదయం బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన కదంబాల సంధ్య శ్యామసుందర రావు కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారంతో గరుడ వాహనం ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ధర్మకర్త పొందల కృష్ణారావు కుమారి దంపతుల ఆర్థిక సహకారంతో విజయనగరం జిల్లా పాత బుగ్గాం గ్రామానికి చెందిన శ్రీ విజయ జానపద కళాబృందం కు చెందిన సినిమా నేపథ్య జానపద గాయకుడు పి రఘు బృందంచే రేలారే రేలా కార్యక్రమం చేపట్టారు.ఈ బృందం ఆలపించిన "నాది నక్కిలీసు గొలుసు" లింగిడి లింగడి"తో పాటు పలు జానపద గీతాలు ఆధ్యాంతం ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.అనంతరం ఆలయ ధర్మకర్త పొందల కృష్ణారావు,గ్రామస్తులు బి నరసింహ మూర్తి, బి మోహనరావు తో పాటు పలువురు జానపద గాయకుడు రఘు బృందం కు శాలువాతో ఘనంగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు.అలాగే ఈ కార్యక్రమానికి ముందుగా మచిలీపట్నం కు చెందిన మడమల రాంబాబు భాగవతార్ చే హరికథ గానం ఎంతగానో ఆకట్టుకుంది.స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సింహాచల ఆగమ పాఠశాలకు చెందిన వేద పండితులు మ్నుప్పిరాల నారాయణమూర్తి శిష్య బృందం చే శనివారం నాడు విశేష పూజలు,యాగశాల అర్చన, గరుడ హెూమం పూజా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వికసిత పాతపట్నం అభివృద్ధే నా ధ్యేయం : బీజేపీ నేత సిరిపురం

విశాలాంధ్ర - కొత్తూర : ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన గల బీజేపీ ప్రభుత్వ నినాదం వికసిత భారత్ , ఆంధ్రప్రదేశ్ అయితే దానికి తోడుగా వికసిత పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధి తన నినాదం ధ్యేయం అని ఇటీవలే బీజేపీ లో చేరిన విద్యా వేత్త సిరి పురం తేజేశ్వరరావు అన్నారు. శనివారం తన క్యేంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.భారత దేశాన్ని ప్రపంచ పటం లో విశ్వ గురువుగా నిలిపిన ఘనత ప్రధాని మోడీ దే అని అన్నారు బీజేపీ సిద్ధాంతాలు నచ్చేయి, మోడీ పరిపాలన తీరుకు ఆకర్షితులై తాను బీజేపీ లో చేరాను అని అన్నారు. స్థానిక నాయకత్వం, వలస పాలన లకు నిరసనగా పాతపట్నం నియోజక వర్గం లో ఊరూరా తిరిగాను నా ఆశయాలు ను ప్రజలకు వివరించాను అని అన్నారు. ఇవి నెర వేరా లంటే ఒక రాజకీయ ఫ్లాట్ ఫామ్ అవసరం అని భావించి బీజేపీలో చేరాను గ్రామాల్లో బీజేపీ సిద్ధా ంతాలు ప్రచారంతో కాషాయ జెండా ఎగరేస్తాం కూటమి అభ్యర్థి విజయానికి నియోజక వర్గ బీజేపీ నాయకులు తో కలిసి పనిచేస్తా ను అని పాతపట్నం బీజేపీ నేత సిరిపురం తేజెశ్వరరావు అన్నారు ఈ మీడియా సమావేశం లోజిల్లా లబ్దిదారుల విభాగం కన్వీనర్ ఉమా మహేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి వల రౌతు ప్రసాద్ రావు, పాతపట్నం మండల బీజేపీ అద్యక్షులు వెంకట ప్రసాద్, ఎల్.ఎన్‌పేట బీజేపీ నాయకులు సోమేశ్వరరావు, కొత్తూరు నాయకులు వెంకట్ పాల్గొన్నారు.

శ్రీముఖలింగంలో కామదహనోత్సవం

విశాలాంధ్ర - జలుమూరు : దక్షిణకాశీగా ప్రసిద్ధి పొందిన జలుమూరు మండలంలోని శ్రీముఖలింగంలో శుక్రవారం రాత్రి కామదహనోత్సవం నిర్వహించారు. ఉదయం ముఖలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి ఉత్సవ మూర్తులను పల్లకిలో తిరువీధి నిర్వహించి అక్కడ కామదహనం కార్యక్రమం చేపట్టారు.